Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# వేమన పద్యాలు - సామాజిక చైతన్యాలు

డా॥ దుస్సాని నరసారెడ్డి, ఎం.ఏ., టి.పి.టి., పి.హెచ్.డి.,
స్కూల్ అసిస్టెంట్, (తెలుగు), జిల్లా పరిషత్ హైస్కూలు, అంకంపల్లి గ్రామం,
బెలుగుప్ప మండలం, అనంతపురం జిల్లా,
చరవాణి : 94918 31800

**ఉపోద్ఘాతం:**

17 వ శతాబ్దంలో జీవించిన వేమన గారు తెలుగు సాహిత్యంలో "ప్రజాకవిగా సామాజిక విప్లవకవిగా చైతన్య కవిగా" ప్రసిద్ధి చెందారు. వేమన రాసిన పద్యాలు సామాన్యులకు అర్థమయ్యే సరళ తెలుగులో ఉండి వారి ఆలోచన రీతిని పెంపొందిస్తాయి అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వీరి పద్యాలు చెడును ఖండిస్తాయి. మంచిని పెంపొందిస్తాయి. సమ సమాజ నిర్మాణానికి సరికొత్త ఊపిరినిస్తాయి. పిల్లల నుండి పెద్దల వరకు పండితుల నుండి పామరుల వరకు ప్రతి ఒక్కరి జీవితాలలో వేమన చెప్పిన సందేశం శిరోధార్యంగా ఉంటుంది.

వేమన సాహిత్యం తాత్వికతకు మాత్రమే పరిమితం కాదు. సమాజంలో విషపూరితంగా ఉంటున్న కుల వ్యవస్థ, మూఢనమ్మకాలు, స్త్రీల స్థితి, ధనమోజు, అసత్యం వంటి సామాజిక రుగ్మతలను ఆయన తన పదునైన పద్యాల ద్వారా ప్రశ్నించాడు. వీరి సాహిత్యం నుండి పుట్టిన ప్రశ్నలే సామాజిక చైతన్యంలో కీలక పాత్ర పోషించాయి.

**కుల వ్యవస్థ పై విరుచుకు పడిన కవి**

వేమన వేమన కాలంలో కుల వ్యవస్థ తీవ్రంగా ఉంది. వారి పుట్టుక ఆధారంగా మనుషులను తక్కువగా చూస్తున్న సమాజాన్ని తీవ్రంగా ఖండించారు.

**కులమునఁ బుట్టినంతనే కులజుండగునా ?**
**గుణములేనివాడు కులము వాడా**
**పుట్టుకచే నెవ్వడైనా పుణ్యాత్ముడగునా**
**విశ్వదాభిరామ వినురవేమ**

పుట్టుకతో ఎవరూ గొప్పవారు కారు. వారి యొక్క గుణాల వల్లనే మనిషి గొప్పవాడు అవుతాడు. పుట్టుకను ప్రశ్నించడం అంటే ఆనాటి వర్ణాశ్రమ ధర్మాన్ని ప్రశ్నించడం. బురదలో ఉన్నటువంటి కమలం కూడా తన ప్రయత్నంతో అభివృద్ధి చెంది అందంగా ఏర్పడుతుంది. కాబట్టి మనుషుల్లో కులాన్ని కాకుండా సమాజానికి ఉపయోగపడే గుణాన్ని చూడాలని వేమన గారి భావన.

**స్త్రీ విద్య**

వేమునకు చదువు అంటే ప్రాణం. స్త్రీ పురుష భేదం లేకుండా అందరికీ విద్య అవసరమని ఘంటాపదాన చెప్పాడు. ఆ కాలంలో స్త్రీలు అంటే సమాజంలో చాలా చిన్న చూపు ఉండేది. కేవలం వంటగదికి పరిమితం అనే చులకన భావన ఉండేది. పైగా ఆడపిల్ల చదువుకుని ఏం చేస్తుందని చుట్టుపక్క వాళ్ళందరూ కూడా అడుగుతూ ఉండేవాళ్ళు. దాన్ని ఖండిస్తూ వేమన ఈ విధంగా చెప్పారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**విద్య లేని వాడు వింత పశువు రా**
**వినయ విద్య లేని విధవ రత్నంబు**
**కలిమిలేని ధనికు కుల వండితుండ**
**విశ్వదాభిరామ వినురవేమ**

ఈ పద్యంలో స్త్రీ పురుషులు ఇద్దరు గురించి చెప్పారు. చదువు లేని మనిషి అందంగా ఉన్నప్పటికీ జ్ఞానం ఉండదు కనుక పశువుతో సమానమన్నాడు. కాబట్టి స్త్రీలు జీవితాలలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నా అభివృద్ధి చెందాలన్నా కొన్ని సంఘటనల ద్వారా స్త్రీ వితంతువైనా కృంగి పోకుండా కష్టపడి చదువుకొని జీవితంలో ముందుకు వెళ్ళాలని చెప్పారు.

**దురాచారాలను ఖండిస్తూ**

సాటి మనుషులను మనుషులుగా చూడనీయని మూర్ఖపు ఆచారాలను సాంప్రదాయాలపై ఎదురు దాడి చేశాడు. ఆకలితో అలమటించే మనుషులకు గుప్పెడు మెతుకులు ఎందుకు పెట్టరని ప్రశ్నించాడు. మనుషులు జీవించి ఉన్నప్పుడే వాళ్ళని సంతోషంగా చూడమని చెప్పాడు.

**పిండములను చేసి పితరులను దల పోసి**
**కాకులకును బెట్టు ఖలులు దినము**
**పెంట దినెడు కాకి పితరు డేట్లాయెరా**
**విశ్వదాభిరామ వినుర వేమ**

తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన ఆస్తులకు వారసులమని చెప్పుకునే బిడ్డలు ముసలి వయసులో వాళ్ళ సంరక్షణ మర్చిపోతున్నారని పైగా తల్లిదండ్రులు జీవించి ఉన్నప్పుడు చూడకుండా వాళ్లు చనిపోయిన తర్వాత పిండతర్పణ చేస్తూ కాకి రూపంలో ఉన్నటువంటి వారు వాళ్ళ తల్లిదండ్రులని నమ్మేటువంటి ఆచారాన్ని ఖండించాడు.

**మతాలను నిరసిస్తూ**

నేటి కాలానికి తగిన విధంగా ఈ పద్యంలో వేమన చెప్పిన సత్యాలు

**మతపు వేషదార్లు - మహి మీద పది వేలు**
**మూఢజనుల గలవ - ముగుచుశీద్రు**
**కొంగలు గుమికూడి - కొరకవా బోదెలు**
**విశ్వదాభిరామ వినురవేమ**

వివిధ మత ప్రచారకుల రూపంలో కొందరు వేషదారులు బయలుదేరి మూఢులైన ప్రజల్ని తమ మతంలో కలపాలని ప్రయత్నం చేస్తుంటారు. అవసరమైన చోట ప్రజల బలహీనతలను గమనించి ధన వస్తు వస్త్ర రూపంలో వారికి ఎరగా వేసి మతాలను మారుస్తున్నారు. ప్రజలలో చైతన్యం వచ్చేంతవరకు వీళ్ళు ఇలాగే చేస్తారు. మూర్ఖత్వం పోయి మారాల్సింది మనుషులే. ఈ విధంగా వెర్రి జనుల చుట్టూ చేరే మత వేషగాళ్ళు కొంగల బారుల్తో సమానమట! పైగా వాళ్ళు ప్రజల్ని ప్రలోభపెట్టడం వంటి బోదెల్ని కొరుకుతున్న దృశ్యంతో సమానంగా మనకు రూపు కట్టించాడు వేమన.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**ఆత్మబోధన లేనట్టి యజ్ఞము లేలరా**
**గాడి గోపురములు కట్టిన ఫలము గలదా**
**అజ్ఞాని తిమిరమ్ము నణచుటే జ్ఞానంబు**
**విశ్వదాభిరామ వినురవేమ**

చదువుకైనా, పూజకైనా, ఏదైనా పనికైనా శ్రద్ధ, సత్యం సంకల్పం, సాధన అనేది ప్రధాన అంశాలుగా ఉంటాయి. ఇవేవీ లేకుండా ఎన్ని పనులు చేసినా శూన్యమేనంటారు వేమన. ఆత్మజ్ఞానం లేకుండా చేసే యజ్ఞాలు, పూజలు ఎందుకురా? గుళ్ళు, గోపురాలు కట్టడం వలన ఏమైనా ఫలితం ఉంటుందా? అజ్ఞానం అనే చీకటిని పోగొట్టడమే నిజమైన జ్ఞానం అంటారు.

**ఉపసంహారం:**

వేమన తన పద్యాలను 400 వందల సంవత్సరాల క్రితమే వ్రాసినప్పటికీ, నేటికీ అంతే ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. ఆయన సాహిత్యం ప్రజలలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర వహించింది. కుల రహిత సమాజం కావాలంటూ, విశ్వమంతా ఒక కుటుంబం అనే భావనను ప్రభోధించాడు. అజ్ఞాన అంధకారం నుండి విజ్ఞాన వెలుగుల వైపు వెళ్ళే మార్గాన్ని చూపించే దీపం చదువు ఒక్కటే అంటూ చదువు ప్రాముఖ్యతను వివరించాడు. "కాంత నవ్వినంత కాంతి వచ్చురా" అంటూ స్త్రీ సంతోషమే గృహానికి అందం అని, స్త్రీని గౌరవించడమే సమాజ అభివృద్ధి అని, స్త్రీ చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని చెప్పారు. మూఢ నమ్మకాల నిర్మూలన గురించి వివరిస్తూ మతం ముసుగులో ప్రజలను మోసం చేయవద్దనీ, అవసరమైతే వారి ఆకలిని తీర్చే అన్నదానం చేయమని చెప్పారు.

వేమన తన పద్యాల ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకు వచ్చారు.

**ముగింపు:**

వేమన ప్రజాకవిగా ఎన్నో మన్ననలను అందుకున్నారు. ఆయన పద్యాలు నీతి చెప్పడమే కాకుండా ప్రజలలో ప్రశ్నించే తత్వాన్ని కలిగేలా చేశాయి. మరో 100 సం॥లు గడిచినా వేమన పద్యాలు సమాజ చైతన్య కిరణంలా విరాజిల్లుతూనే ఉంటాయి.

**ఆధార గ్రంథాలు:**

1. **ప్రజాకవి వేమన - డా॥ ఎన్. గోపి**
2. **వేమన పద్య రత్నాకరము - భాషా ప్రవీణ శ్రీ భాగవతుల సుబ్రహ్మణ్యం**